## డంపుయార్డు రద్దయ్యే వరకు ఉద్యమిస్తాం

-అఖిలపక్షం నాయకులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నర్సాపూర్ అటవీప్రాంతంలోని ప్యారానగర్ శివారులో నిర్మిస్తున్న డంపుయార్డుకువ్యతిరేకంగా పోరాటంచేసి డంప్‌యార్డ్ రద్దయ్యేంత వరకు ఉద్యమిస్తామని అఖిలపక్షం నాయకులు ముక్తకంఠంతో స్పష్టీకరిచారు. ఈసందర్భంగా వారు అందరి ఆమోదంతో ఏకగ్రీవతీర్మానంచేశారు. ఆదివారం నర్సాపూర్ మున్సిపల్‌కార్యాలయం ఆవరణలో అఖిలపక్షంనాయకులు ఐకమత్యమై డంపుయార్డుకు వ్యతిరేకంగా సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. నర్సాపూర్‌కుచెందిన అఖిలపక్షంనాయకులు ఏకమై నర్సాపూర్ అటవీప్రాంతంలో నిర్మిస్తున్న డంపుయార్డును రద్దుచేసేంతవరకు అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని తీర్మానంచేశారు. డంపుయార్డ్‌తో రాయరావుచెరువు మొత్తంకలుషితమై చేపలుపట్టడానికి వీలులేకుండా మత్స్యకారులకు నష్టంకలుగుతుందని అదేవిధంగా నర్సాపూర్ పట్టణమంతా కలుషితమైపోతుందని వారు ఆవేదన వ్యక్తంచేస్తూ ఈడంప్‌యార్డ్ రద్దుకోసం అందరం కలిసి పోరాటం చేస్తామని అఖిలపక్షం నాయకులు స్పష్టంచేశారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఎఐఎఫ్‌టియు రాష్ట్రసమావేశాన్ని విజయవంతంచేద్దాం

-కీసర ఎల్లం

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

కార్మిక, కర్షక ఐక్యతసాధించడానికి ఈనెల23న గోదావరి ఖనిలో నిర్వహించే ఎఐఎఫ్‌టియు రాష్ట్ర సాధారణసమావేశాన్ని విజయవంతంచేయాలని సిద్దిపేట ప్రజాసంఘం నాయకులు కీసరి ఎల్లం పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నకోడూరు మండలకేంద్రంలో అఖిలభారత కార్మికసంఘాల సమైక్య కరపత్రాన్ని విడుదలచేసి మాట్లాడారు. గత 6యేండ్లుగా సింగరేణి, బిడి భవననిర్మాణ కార్మికులతో పాటు తదితరరంగాలలో నూతన కర్తవ్యాలను రచించుకునే దిశగా జరుగుతున్న ఉద్యమాలలో భాగస్వాములు కావాలన్నారు. కార్పొరేటీకరణ, దోపిడీని ఎదిరించి కాంట్రాక్టు, కార్మికవ్యవస్థ ద్వారా కార్మికహక్కులను హరిస్తూ నిలువు దోపిడీకి పాల్పడడంపై పోరాటాలు తీవ్రం చేయాల్సిన అవసరం ఉందని శ్రమదోపిడీ తీవ్రమైందన్నారు. ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.20 వేలు చెల్లించాలనే చట్టం అమలు కోసం పోరాటం చేద్దామన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, స్వామి, మహేందర్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సస్పెండ్

-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కోళ్ళ శివ



సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కోళ్ళ శివ

**గజ్వేల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

ఎమ్మార్పీఎస్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ, గజ్వేల్ నియోజకవర్గ బాధ్యుడు శనిగరి రమేష్‌లను ఎమ్మార్పీఎస్‌నుండి సస్పెండ్ చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లాఇంచార్జ్ కోళ్ళ శివ తెలిపారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధసంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఎమ్మార్పీ ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో నిర్ధారణజరిపి వారిపై క్రమశిక్షణచర్యల కింద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ నుండి తొలగించడం జరిగిందన్నారు. నేటినుండి ఎమ్మార్పీఎస్‌కు ఎలాంటి సంబంధంలేదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రకార్యదర్శి అనిల్, సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, మల్లిగారి యాదగిరి, చెట్లపల్లి యాదగిరి, మైసగల్ల బుచ్చేంద్ర, స్వామాట్ ప్రకాష్, చుంచు రమేష్, ముక్కపల్లి రాజు, పిన్నింటి శ్రీహరి, కందికట్ల రాజు పాల్గొన్నారు.

## మోడీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

-కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్



పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

దేశ ప్రధానమంత్రి మోడీ, భారతీయజనతాపార్టీతోనే దేశం అభివృద్ధి సాధ్యమౌతుందని కరీంనగర్ పార్లమెంట్‌సభ్యులు, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని బిజెపిపార్టీ కార్యాలయంలో ఆపార్టీ అసెంబ్లీకన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గానికిచెందిన హైకోర్టున్యాయవాది వడ్ల కొండ రవికుమార్‌తోపాటు సైదాపూర్, కోహెడ, హుస్నాబాద్, ఆరెపల్లి, నాగారం, సోమారం గ్రామాలతోపాటు వివిధగ్రామాల నుండి దాదాపు 100మంది ఇతరపార్టీల నుండి బిజెపిలో చేరగా వారికి రక్షణశాఖ కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పార్టీ కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు అసోసియోషన్ ప్రెసిడెంట్ మురళి మోహన్, రామంచ మహేందర్‌రెడ్డి, కుమార్, చిరంజీవి, రవికుమార్‌లు ఉన్నారు.

ఫోటో3:

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

**కొల్చారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

మెదక్-కరీనంగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యలను గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు ఘనపూర్ హరీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యలను ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల ఇన్‌ఛార్జి గిరి, పట్టభద్రుల ఇన్‌ఛార్జి ఎంచర్ల శేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, గుండు నాని, బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవికాంత్, కొల్చారం బూత్ అధ్యక్షులు తమ్మలి సంతోష్, సంగాయిపేట బూత్ అధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, రంగంపేట బూత్ అధ్యక్షులు పోచేందర్, సీతారాం తాండ బూత్ అధ్యక్షులు మలావత్ అంజి, వరిగుంతం బూత్ అధ్యక్షులు అరుణ్, అంసాన్‌పల్లి బూత్ అధ్యక్షులు వడపల్లి రామకృష్ణ, రాంపూర్ బూత్ అధ్యక్షులు ఆకుల కృష్ణ, మండల సీనియర్ నాయకులు రవిగౌడ్, ఏగొండ, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు

-ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

గజ్వేల్ పట్టణంలోని గ్యారాషహీద్ దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని గ్యారాషహీద్ దర్గాలో తంజుముల్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాల్లో నర్సారెడ్డిపాల్గొని ప్రత్యేకప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ముత్తవల్లీల ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం మైనార్టీలకు సముచితస్థానం కల్పించిందని, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, తంజుముల్‌మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మతీన్, కాంగ్రెస్‌పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి నక్క రాములుగౌడ్, సాజిద్‌బేగ్, అజ్గర్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వహీద్, రమేష్‌గౌడ్, గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, అంజద్, శివారెడ్డి, గణేష్, కొడకండ్ల బాలు, అజీం తదితరులు పాల్గొన్నారు.



ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న తూంకుంట నర్సారెడ్డి

# డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నిరసన

-డంపింగ్ యార్డ్‌ను తక్షణమే నిలిపివేయాలి

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి



డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలకేంద్రంలో జెఏసి ఆధ్వర్యంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జాతీయ రహదారిపై స్వచ్ఛందంగా ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. డంపింగ్‌యార్డ్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని జెఏసి నాయకులకు అంబేద్కర్‌సంఘం నాయకులు మద్దతుతెలిపారు. ఈసందర్భంగా జెఏసి అధ్యక్షులు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని నాయకులకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, జెఏసిచైర్మన్ జైపాల్‌రెడ్డి, సిజిఆర్ ట్రస్టుచైర్మన్, బిఆర్ఎస్ సీనియర్‌నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమేస్పందించి నల్లవల్లి ప్యారానగర్‌లో ఏర్పాటుచేస్తున్న డంపింగ్ యార్డును ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. గుమ్మడిదలమండలంతో పాటు ఐదుగ్రామాల ప్రజలు తమకు ఇబ్బంది అవుతుందని మొరపెట్టుకున్నా ప్రభుత్వం మొండివైఖరివహించడం సరైన పద్ధతికాదని, ప్రజలకు సేవచేసేవిధంగా ప్రభుత్వాలు, నాయకులుండాలితప్ప ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైనపద్ధతికాదని అన్నారు. జనావాసాలు లేని దూరప్రాంతాలను ఎంచుకొని ఏర్పాటు చేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. గ్రామాలకు కనీసం 10కిలోమీటర్ల దూరంలో కూడా ఉండకుండా సమీపాన డంపింగ్ యార్డు ఏర్పాటుచేయడంతో రాబోవురోజుల్లో డంపింగ్ యార్డ్‌మూలంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఇక్కడి ప్రాంతం ముఖ్యంగా వ్యవసాయాధారితప్రాంతమని, రైతులను ఆదుకోవాలికానీ, భావితరాలను కనుమరుగు చేసేవిధంగా చేయరాదని అన్నారు. ఈరోజు ఐదు గ్రామాల ప్రజలు ఆడ, మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరు రోడ్డుపై బైఠాయించి డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసనకార్యక్రమాలు చేస్తుంటే జిల్లా యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరించడం మంచిదికాదని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ప్రజలకోరికమేరకు డంపింగ్‌యార్డ్ పనులను ఆపేయాలని కోరారు. నల్లవల్లిలో జానపదకళాకారులు వడ్డే ఎల్లయ్య ఆధ్వర్యంలో గజ్జెకట్టి ఆటపాటకార్యక్రమం నిర్వహించారు. డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా అర్ధనగ్నప్రదర్శన నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గుమ్మడిదల అంబేద్కర్ సర్కిల్‌లో 12వరోజు నిరాహారదీక్షలో నాయకులు భారీ ఎత్తున పాల్గొని దీక్షాశిబిరంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో జెఏసి నాయకులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తుడుం రవి, కరుణాకర్, పోతురాజు సత్యనారాయణ, ఎంపకే లింగం, డప్పు శ్రీనివాస్, తుడుం రాజు, దామెర నరేష్‌కుమార్, లక్ష్మణ్, రమేష్, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామస్థులు జింక ఎల్లయ్య, మహేందర్‌రెడ్డి, కుమ్మరి ఆంజనేయులు, బద్రి, లక్ష్మీ, శాంతమ్మ, భారతమ్మ, సుశీల, మానస, గ్రామప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ఏడాదికాలంలోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్నారు

-బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎంపి ఈటల రాజేందర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**గజ్వేల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** అతితక్కువ కాలంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రజావ్యతిరేకతనుమూటగట్టుకున్నారని బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని, ఎమ్మెల్సీ అభ్యర్థిని బరిలో దించలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈయన మాఅభ్యర్థి అని నిలిపే ప్రయత్నం చేయలేదని, పట్టభద్రులు, టీచర్లు సామాజిక దృక్పథంతో ఉన్నారని,స్వతంత్ర ఆలోచనతో ఓటు వేస్తారన్నారు. ఉపాధ్యాయుల బదిలీ సమయంలో 317 జిఓ తెస్తే దానికివ్యతిరేకంగా బరిగీసి కొట్లాడిన పార్టీ బిజెపి అని స్పష్టంగా ఉపాధ్యాయుల్లో ఉందన్నారు. బిజెపిబలపర్చిన పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యలను తమమద్దతుతో భారీమెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రాడ్యుయేట్‌లుకూడా ఉద్యోగాలు లేక ఇబ్బందిపడుతున్నారని, అమెరికాలో సైతం ఆంక్షలు విధించిన నేపథ్యంలో మనపిల్లలకు మనమే ఉద్యోగావకాశాలు కల్పించాలని, అందుకు అవసరమైన నైపుణ్యశిక్షణ ఇవ్వాలని, నాణ్యమైన యువశక్తి తయారుచేయాలని, 2024-25 బడ్జెట్‌లో 4లక్షలకోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. నిరుద్యోగసమస్య కంటే పెద్దసమస్య లేదని, భారత అభివృద్ధిలో నిరుద్యోగులను భాగస్వామ్యం చేయకపోతే క్షమించరాని తప్పు అని భావించి ఈపని చేస్తుందన్నారు. కెసిఆర్ గురించి తెలుసుకోవడానికి పదిసంవత్సరాలుపడితే రేవంత్ రెడ్డి నిజస్వరూపం ఏడాదికాలంలోనే బయటపడిందని మండిపడ్డారు. ఎస్సీ,ఎస్టీలకు,బిసిలకు అవకాశం ఇచ్చివుంటే ఆపార్టీకి ఈపరిస్థితి వచ్చేది కాదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో అత్యధికంగా బిసిలకే అధికారం లభించిందన్నారు. గజ్వేల్‌లో పోటీచేస్తే గొప్పగా ఆదరించారని, కేంద్రం నిధులు ఇస్తేనే గ్రామాల్లోపనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో బిజెపికి ఇంకా ఎక్కువసీట్లు ఇవ్వాల్సిందని ప్రజలు అనుకుంటున్నారన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటిప్రాధాన్యత ఓటువేసి మంచిమెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జశ్వంత్‌రెడ్డి, యెల్లు రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, నలగామశ్రీనివాస్, కప్పర ప్రసాద్‌రావు, వెంకటరమణ, నందన్‌గౌడ్, సింగం సత్తయ్య,కుడిక్యాల రాములు, అశోక్‌గౌడ్, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, ఐలయ్యయాదవ్, మన్నె శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, సత్యం, జానకిరాం, బక్క వెంకటేష్, నత్తి శివకుమార్, ఎల్కంటి సురేష్, వెంకట్‌రెడ్డి, మద్దూరి నర్సింహా, బండారు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో మళ్ళీ ముఖ్యమంత్రి కెసిఆరే

ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత



తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలువేస్తున్న ఎంఎల్‌సి కవిత

**కొండపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రాబోవు కాలం బిఆర్ఎస్ పార్టీదేనని ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి సిద్ధిపేట వైపు వెళ్తున్నక్రమంలో కుకునూరుపల్లి మండలకేంద్రంలో కార్యకర్తలు ఘనంగా స్వాగతంపలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అక్కడి నుండి కొండపాక మీదుగా వెళ్తున్న క్రమంలో రవీంద్రనగర్‌లోని మహిళాకార్యకర్తలు మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రానున్న రోజుల్లో మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంతి అవుతాడని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచినా ఆదుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ తలుపులు తెరిచేవుంటాయని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ రైతు బందు సమితి రాష్ట్ర నాయకులు దేవి రవీందర్, తాజా మాజీ సర్పంచ్‌లు కిరణ్‌కుమార్, బచ్చలి మహిపాల్, ఈజిఎస్ రాష్ట్ర నాయకురాలు కోల సద్గుణ రవీందర్, జాగృతి మాజీ రాష్ట్రకార్యదర్శి అనంతుల ప్రశాంత్, మండలపార్టీ అధ్యక్షులు నూనెకుమార్, కోడేల మల్లేశం, పెద్దంకుల శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, మంద ఐలయ్య, బొద్దుల తిరుపతి, కోడెల రవి, అజీముద్దిన్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతిగృహంలో సౌకర్యాలు కరువు

**హత్నూర, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** సాంఘికసంక్షేమ వసతిగృహాలలో వసతులలో ఎలాంటి ఇబ్బందులులేకుండా విద్యార్థులకు తగినసౌకర్యాలు కల్పించాలని నిబంధనను కచ్చితంగా పాటించాలని సంబంధిత ఉన్నత అధికారులనుంచి ఆదేశాలు వస్తున్నప్పటికీ, ప్రాథమికస్థాయిలో కొన్ని వసతిగృహాలలో ఇప్పటికీ సౌకర్యాలు కరువయ్యాయని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హత్నూరమండలం సిరిపురంలోని బిసిబాలుర వసతిగృహంలో సౌకర్యాలు సరైనవిధంగా లేకపోవడంతో కొందరు విద్యార్థులు ఇంటినుంచి పాఠశాలకు రాకపోకలుసాగిస్తున్నారని స్థానికులు తెలిపారు. భోజనాలు సక్రమంగా లేకపోవడంతో ఇంటి నుంచి రాకపోకలు సాగిస్తున్నారని, మరుగుదొడ్లు వినియోగానికి అనుగుణంగా లేకపోవడంతో, ఆరుబయటకు వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు పేర్కొన్నారు. హాస్టల్ వాచ్మెన్ కూడా తనవిధులను సక్రమంగా నిర్వహించడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వంటగదిలో కూడా పరిశుభ్రత పాటించడంలేదని ఆరోపిస్తున్నారు. వసతిగృహంలో 100 సీట్లు ఉండగా 52మంది మాత్రమే అడ్మిషన్లు పొందారని, భోజనసమయంలో 30నుంచి 40మంది మాత్రమే హాజరవుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. సిరిపురం బిసిబాలుర హాస్టల్ సంక్షేమాధికారి శంకరయ్యను వివరణ కోరగా లెట్రిన్ సెప్టిక్‌ట్యాంక్ నిండిపోయిందని ఖాళీ చేయిస్తామని అన్నారు. వంటలు సక్రమంగా చేయాలని వంటమనిషిని ఆదేశించామని అన్నారు. వసతిగృహంలో అడ్మిషన్ పొందిన వారు సమీప గ్రామాలవారు కావటంతో ఇంటినుంచి రాకపోకలు సాగిస్తున్నారని అన్నారు.

## పొట్లపల్లి జాతరకు మంత్రిని ఆహ్వానించిన ఈవో

జాతరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఆహ్వానం

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

మండలంలోని పొట్లపల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే జాతర మహోత్సవానికి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ హాజరుకావాలని కోరుతూ ఆలయ ఈవో కిషన్‌రావు, అర్చకులు సతీష్‌లు ఆదివారం హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానపత్రాన్ని అందించి ఆహ్వానించారు.

అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి దేవాలయ చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.



మంత్రిని సత్కరిస్తున్న దృశ్యం

## చేపలవేటకు వెళ్లి వృద్ధుడు మృతి

**ములుగు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో జారిపడి వృద్ధుడు మృతిచెందిన సంఘటన తునికిబొల్లారంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ములుగుమండలం మామిడ్యాలగ్రామానికి చెందిన బొమ్మ యాదగిరి (60) ఆదివారంఉదయం తునికిబొల్లారం గ్రామశివారులోని ఓబావిలో చేపలు పట్టడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోవడంతో బావిలోమునిగిపోయి మరణించాడు. బావిగట్టుపై మృతుని చెప్పులు, బట్టలు ఉండడంతో స్థానికులుగమనించి పోలీసులకు సమాచారం అందించగా వెంటనే అక్కడికిచేరుకున్న పోలీసులు గాలింపు చర్యలుచేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. యాదగిరిమృతితో మామిడ్యాలగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికిభార్య, ఇద్దరుకుమారులున్నారు. మృతునికుటుంబీకుల ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రెండు కార్లు ఢీ..ఒకరు మృతి



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**గజ్వేల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

ఎదురెదురుగా రెండుకార్లు ఢీకనడంతో ఒకరు మృతిచెందగా నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన గజ్వేల్ మండలం బయ్యారం స్టేజీవద్ద ఆదివారం చోటుచేసుకుందని గజ్వేల్ సిఐ సైదా తెలిపారు. ఒకకారులో వెళ్తున్న గొట్టిముక్కలగ్రామానికి చెందిన వెంకటేష్ అక్కడికక్కడేమృతిచెందగా గొల్లపల్లికి చెందిన నాని, అంబర్‌పేటకుచెందిన సాయిగౌడ్, కొల్గూర్‌కుచెందిన వెంకటేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఈఎంటి వర్షిత, లక్ష్మణ్, రాజు, పైలెట్స్ నరేష్, ప్రభాకర్‌లు అక్కడికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమచికిత్స చేసి గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వెంకటేష్‌ను గజ్వేల్‌లోని మార్చురీకి తరలించారు.

## అక్రమంగా నిల్వచేసిన ఇసుకడంపుల సీజ్

**కొండపాక, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్‌రహదారి కొండపాకస్టేజ్ సమీపంలో వడ్డెరకాలనీలో ముగ్గురువ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా 116టన్నుల ఇసుకను దంపుచేసి అధికరేట్లకు అమ్ముతున్నారని జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో ఆదివారం దాడులు నిర్వహించి నిల్వ ఉంచిన ఇసుకడంపులను సీజ్‌చేసి ముగ్గురిపై కేసులు నమోదుచేశారు. ఈసందర్భంగా టాస్క్‌ఫోర్స్‌పోలీసులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులులేకుండా ఇసుక,పిడిఎస్‌రైస్,మొరం, మట్టి అక్రమంగా రవాణాచేస్తే కఠినచర్యలుంటాయని హెచ్చరించారు.



ఇసుకడంపులతో పాటు నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

## సేవాలాల్ జయంతి వేడుకలు



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నారాయనఖేడ్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు సత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంత్‌సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలో గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిలు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ కౌన్సిలర్ విఠల్, పట్టణపార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు లక్ష్మణ్‌రావు, నారాయణ, మల్గొండ బేద్, అంజాగౌడ్, శంకర్ నాయక్, సంతోష్ కురుమ, సల్మాన్ పాల్గొన్నారు.

### భక్తుల పూజలు అందుకున్న చందన లేపనుడు
**-నేత్రపర్వంగా సిద్దిబుద్ధి సమేత గణపతి కళ్యాణం**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పుష్కరించుకుని ప్రథమపూజలందుకునే మండలంలోని పార్వతీ తనయుడి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. స్వయంభూవుగా కొలువుదీరి భక్తులచే నిత్యపూజలందుకుంటున్నమండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ధివినాయక, హద్నూర్, చీకుర్తి గ్రామాల శివారులోని శ్రీవరసిద్ధివినాయకఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. రేజింతల్ ఆలయంలో అర్చకులు మోహన్‌రావు జ్యోషి, ప్రకాశ్ జ్యోషి, వినోద్ జ్యోషి, వెంకటేశ్ జ్యోషిలు ఉదయం ఆలయంలో అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సిద్ధివినాయక విగ్రహానికి చందన లేపనం చేసి రంగురంగుపూలు, గరకతోఅందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయఆవరణలో సిద్దిబుద్ధి సమేత గణపతికళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా వేద బ్రహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఆలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకున్న భక్తులకు ప్రసాద వితరణ, రాత్రికి 9.28 నిమిషాలకు చంద్రోదయం అనంతరం ఆలయంలో మరో మారు పూజా కార్యక్రమాలు నిర్వహించి బ్రహ్మణులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

### సేవాలాల్ మహారాజ్‌కి భారత రత్న ప్రకటించాలి

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాలకు ఎంతో చైతన్యవంతులను చేసి చెడు వ్యసనాల నుంచి దూరం చేసి, సన్మార్గంలో నడిచేట్లు చేసిన ఘనత సంత్‌సేవాలాల్ మహారాకు దక్కుతుందన్నారు. సమాజ నిర్మాణానికి కృషి చేసిన సంత్‌సేవాలాల్ మహారాజ్‌కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని నారాయణఖేడ్ ప్రాంత గిరిజనులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కుల సాధన కొరకు సేవాలాల్ మహారాజ్ చేసిన పోరాటాలు ఎనలేనివిగా ఉన్నాయన్నారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. కార్యక్రమంలో బంజార నాయకులు రామచందర్, నారాయణ, యాదవ్, కిషన్, కౌన్సిలర్లు రాజేష్ చౌహాన్, సర్దార్, శీను, వెంకట్, తుకారాం, జైపాల్ నాయక్, పవన్, సంగ్రామ్ పాల్గొన్నారు.

### రైతు భరోసాను రైతులందరికీ అందచేయాలి
**-మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి డిమాండ్**

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** రైతు భరోసాను రైతులందరికి పూర్తి స్థాయిలో అందచేయాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తనను కలిసిన విలేఖరులతో భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు గల రైతులకు రైతు భరోసా అందించాలని ప్రకటించిందని, అయితే 60 శాతం మంది రైతులకు నేటి వరకు 3 ఎకరాల వరకు రైతు భరోసా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగల్‌గిద్ద మండలంలో 13000 ఎకరాలకు గాను 8000 వేల ఎకరాలకు మాత్రమే రైతు భరోసా అందిందని, మిగతా 5వేల ఎకరాలకు రైతు భరోసా అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు. శేరి దామరగిద్ద గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్ 31లో 525 ఎకరాలకుగాను ఒక ఎకరానికి కూడా రైతు భరోసా చెల్లించలేదని విస్మయం వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి చెందిన వ్యక్తులే ఎంపిగా, ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తున్నా నియోజకవర్గంలో గిరిజనులకు చెందిన భూమలకు రైతుభరోసా ఇప్పించకపోవడం వారి పనితనాన్ని నిరూపిస్తుందని విచారం వ్యక్తం చేశారు. రైతులందరికి రైతు భరోసా అంచేలా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతులకు రైతు భరోసా అందించకుంటే రైతుల పక్షాన నిరసన, ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హెచ్చరించారు.

### డివైడర్‌ను ఢీకొన్న బైక్-వ్యక్తి మృతి



కంగ్టిలో డివైడర్‌ను ఢీకొని మృతి చెందిన వ్యక్తిని పరిశీలిస్తున్న ఎస్ఐ

**కంగ్టి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలో ఔరాద్ వెళ్లే రోడ్డులోని డివైడర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని దెగ్లూర్ తాలుకా పరిధిలోని భూతన్ హిప్పర్గాకు చెందిన అశోక్ పాటిల్ (52) ద్విచక్రవాహనంపై (ఎంహెచ్ 26సి 5256)పై తుర్కవడగావ్‌లో ఒశుభకార్యాక్రమంలో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళుతన్న క్రమంలో కంగ్టిలో డివైడర్‌ను ఢీకొని సంఘటన స్థలంలోనే అశోక్ పాటిల్ తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ ఆసు పత్రికితరలించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు.

### సామాజిక సంఘసంస్కర్త సేవాలాల్

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** :సామాజిక సంఘం సంస్కర్త సంత్ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన నాయకులు దరావత్ తిరుపతినాయక్ అన్నారు. ఆదివారం రోజున మండలంలోని చౌడుతండాలో సేవాల్ 286వ జయంతి ఉత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గిరిజనులు సంచార జీవనం కాకుండా స్థిర నివాసం ఏర్పరచుకుని అభివృద్ధిలో ముందుకు వేళ్లే విధంగా కృషి చేసిన మహనుబావుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. దేశ వ్యాప్తంగా 20కోట్ల మంది జనాభా ఉన్న బంజారాలకు సేవాలాల్ గురువు అని వారి జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులురవిందర్, అర్జున్, రాజన్‌నాయక్, ఎస్పినాయక్, భగవాన్, రాజు, రమేష్, భాస్కర్‌నాయక్, తిరుపతి నాయక్, శ్రీనివాస్, రమేష్‌తోపాటు ఉన్నారు.

## నేత్రపర్వంగా ప్రసన్నాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**-హాజరైన మాధవానంద సరస్వతి, మాజీ ఎమ్మెల్యే**



ప్రసన్నాంజనేస్వామి విగ్రహ పునఃప్రతిష్టాపలో మాధవానంద సరస్వతి మహారాజ్

**పాపన్నపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలో నేత్ర పర్వంగా కొనసాగిన ప్రసన్నాంజనేయస్వామి పునఃప్రతిష్ట పూజా కార్యక్రమాలకు రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి మహారాజ్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాఘ చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని ఆదివారం ఆలయంలో దేవతా పూజలు వేద బ్రాహ్మణులు శిలాంకోట ప్రవీణ్‌శర్మ ఆధ్వర్యంలో అనంతచార్య, ఆరవింద శర్మ, శ్రీనికేతన్ శర్మ, దిగంబర శర్మ, విశ్వనాథం శర్మ, నవీన్ శర్మలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ధ్వజస్థంభం ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి హోమాలు కనుల పండువగా కొనసాగాయి. ఈ సందర్బంగా మాధవానంద సరస్వతి మహారాజ్ మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ప్రతి వ్యక్తి నిత్యం కొంత సమయాన్ని ఆద్యాత్మికతకు కేటాయించాలని సూచించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు కూరగాయల మార్కెట్ భవనంలో ప్రసాద వితరణ (అన్నదానం) వితరణ చేశారు. కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంతారెడ్డి తిరుపతిరెడ్డిలు హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఇబ్బందులకు గురికాకుండా రాజరాజేశ్వరి సేవా సమితి బాధ్యులు తమ వంత సేవా కార్యక్రమాలు చేపట్టారు. పూజా కార్యక్రమాలకు పాపన్నపేట గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రకృతి పరిరక్షణ మనందరి భాధ్యత

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** :ప్రకృతిని మనం కాపాడితేనే ప్రకృతి మనల్ని కాపాడుతుందని సిద్దిపేట పట్టణంలోని 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆకు పచ్చని వార్డుగా తీర్చిదిద్దాడానికి నూతన వదూ వరులతో మొక్కలు నాటించే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి మొక్కలు నాటించినట్లు అమె తెలిపారు. వార్డులో నూతనంగా పెళ్లి అయ్యే జంటలతో రెండు మొక్కలు నాటించేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. వార్డులో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో వార్డుప్రజలు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

**చేర్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** :టీపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర సోదరుడు చేర్యాల పట్టణానికి చెందిన కర్రోళ్ళ భాస్కర్ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలతో పాటు రాష్ట్ర బీసి కమీషన్ రంగు బాలలక్ష్మి ఆదివారం చేర్యాలలోని వారి నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అంతకు ముందు భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**కొల్చారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దె భాను, యశోద దంపతుల కుమార్తె రేణుక వివాహం ఆదివారం సంగాయిపేట గ్రామ శివారులోని పోలంపల్లి పెంటయ్య ఫంక్షన్ హాల్‌లో జరగగా, ఈ వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ యాబన్నగారి రవితేజ రెడ్డి, యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, సోమ నర్సింలు, సాదుల్, ఆంజనేయులు ఉన్నారు.

### నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే : హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** :సిద్దిపేట నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహాలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించారు. సిద్దిపేట పట్టణంలోని పత్తి మార్కెట్ యార్డులో జరిగిన టిపిసిసి సభ్యులు, బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం కూతురు ప్రియాంక బాబుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదూ వరులను ఆశీర్వదించారు. అలాగే పోలీసు కన్వెన్షన్ హాల్, మెట్రో గార్డెన్, లింగారెడ్డిపల్లి, చంద్లాపూర్‌లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ నాయకులు గుండు భూపేష్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి ఉన్నారు.

### శారీరక దృఢత్వానికి తైక్వాండో

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**తైక్వాండో నేర్చుకోవడం వలన మానసిక ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందని తెలంగాణ తైక్వాండో అసోసియేషన్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి డి.సతీష్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ఆదివారం తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌లో 120 మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన తైక్వాండో విద్యార్థులకు బెల్టులు అందజేసి మాట్లాడారు. తైక్వాండోశారీరకదృఢత్వంఆలోచనశక్తిని పెంచు తుంద న్నారు. తైక్వాండో ఆత్మరక్షణకు ఆత్మధైర్యానికి తోడ్పడ ఎతుందన్నారు. ప్రతి ఒక్కరూ తైక్వాండో నేర్చుకోవాలన్నారు సిద్దిపేటరూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం వలన క్రమశిక్షణ, ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుంద న్నారు. తైక్వాండోతో విద్యా, ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటాలో అవకాశం లభిస్తుందన్నారు. వంగ దేవేందర్‌రెడ్డి, జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ తైక్వాండో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో బెల్టు ఎగ్జామినేర్గా మాస్టర్ ఎస్.శ్రీకాంత్ వ్యవహారించారు.

### స్వామి వారికి 14 కిలోల వెండి అభరణాల బహుకరణ



స్వామి వారికి 14 కిలోల వెండి అభరణాలు అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** :మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామికి ఆదివారం ఇపిటోమి ప్రాజెక్టు కంపెనీ అధినేత కాంత జయపాల్ శ్రీ విద్య దంపతులు 14 కిలోల వెండి అభరణాలు బహుకరించారు. విఘ్నేశ్వర స్వామి మునీశ్వర స్వామి సంగమేశ్వర స్వామి విగ్రహాలకు వెండి తొడుగులు ఆందజేశారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లిదండ్రులు కాంతా ఆశోక్ స్వర్ణమాల కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఈవో రామాంజనేయులు చేతుల మీదుగా వెండి అభరణాలు అందజేసి రశీదు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్ యాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఉప ప్రధాన అర్చకులు సాంబయ్య, అర్చకులు మల్లికార్జున్, మనోహర్, ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

### విహారయాత్రకు వెళ్లినపాఠశాల విద్యార్థులు





విహారయాత్రకు వెళ్తున్న పాఠశాల విద్యార్థులు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** వెల్దుర్తి ఉన్నత పాఠశాల 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థులు ఆదివారం తెల్లవారు జామున విహారయాత్ర కోసం తరలి వెళ్లారు. ప్రభుత్వ ఖర్చులతో ఈ విహారయాత్ర జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. వరంగల్ నగరంలో గల వెయ్యి స్తంభాల గుడితో పాటు ఇతర సందర్శనీయ స్థలాలను విద్యార్థులకు చూపెడతామని సాంబయ్య చెప్పారు. ఈ యాత్ర వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని చెప్పారు.

### కళాశాల మైదానంలో లైట్ల ఏర్పాటు

**నర్సాపూర్ ఫిబ్రవరి 16. ప్రభాతవార్త** :నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పైడి శ్రీధర్ గుప్త ఔదార్యంతో నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో లైట్లను ఏర్పాటు చేసేందుకు ఆదివారం లైట్లను అందజేశారు. నర్సాపూర్ పట్టణంలోని పలువురు సాయంత్రం ఈ కళాశాల మైదానంలో వాకింగ్ చేస్తూ ఉంటారు. వాకింగ్ చేసే వారికి చీకటి కావడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నందున ఇది గమనించిన పైడి శ్రీధర్ గుప్త వారి సౌకర్యార్థం లైట్లను విరాళంగా ఇచ్చి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది దీంతో సాయంత్రంవాకింగ్‌చేసేవాకర్లకు వెలుగులు నింపగావారికి ఎంతో ఉపయోగక రంగా మారిందని పలువురు ఆయన ను అభినందించారు. ఈ సందర్భంగా లైట్లను అందించిన శ్రీధర్ గుప్తకు సాయంత్రం వాకింగ్‌చేసే వాకర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ హన్మంతు రమణ రావు. మాజీ కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, గోదరాజేందర్, పంబల్లబిక్షపతి, పంబల్ల రామచంర్, దావూద్, నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్త, ఆంజనేయులు గౌడ్, నాగరాజు గౌడ్, జ్ఞానేశ్వర్ గుప్తా, శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

## మల్లన్న నామస్మరణతో మార్మోగిన ఆలయం



దర్శనానికి తరలివచ్చిన భక్తజన దృశ్యంస్వామి వారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం 5వ ఆదివారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయం మల్లన్న నామస్మరణతో మార్మోగింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బలిజే మేడలమ్మ, గొల్ల కేతమ్మ, గుట్టపై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. గంగరేగు చెట్టు వద్ద ముడుపులు తదితర మొక్కులు తీర్చుకోవడంతో పాటు కొరికలు తీర్చాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో రామాంజనేయులు తగు ఏర్పాట్లు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించారు.

**పటిష్టమైన బందోబస్తు**

మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న జాతర ఉత్సవాల సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో 170 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. భక్తులకు ఇబ్బందుల వస్తే వెంటనే సంప్రదించడానికి పోలీసు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజు, షేక్ మహబూబ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కరస్‌గుత్తిలో ఘనంగా మహాపడి పూజ



కరస్‌గుత్తిలో మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములు

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరస్‌గుత్తి గ్రామం ఆదివారం శివనామస్మరణతో మార్మోగింది. గ్రామంఓ పురోహితులు మోహన్‌జోషి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడి పూజా కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుంచి శివస్వాములు పెద్ద సంఖ్యలో చేరుకుని పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ నిర్వహించిన పూజా కార్యక్రమాలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ నెల 23న నారాయణఖేడ్ పట్టణంలో శివస్వాముల ర్యాలీకి పెద్ద సంఖ్యలో భక్తులు, శివస్వాములు తరలిరావాలని వినతి చేశారు.

### మహాకుంభమేళాకు తరలివెళ్లిన ప్రజలు



మహాకుంభమేళాకు పయనమవుతున్న ప్రజలు

**మనూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో కొనసాగుతున్న మహాకుంభమేళాకు మండల పరిధిలోని మాయికోడ్, దోసపల్లి గ్రామాల నుంచి యువకులు ఆదివారం ప్రత్యేకంగాఏర్పాటుచేసుకున్నవాహనంలో తరలివెళ్లారు. ప్రయాగ్‌రాజ్‌లో 144 సంవత్సరాలకు ఒక మారు జరిగే మహాకుంభ మేళాకు వెళ్లడం తమ పూర్వజన్మ సుకృతమని యువకులు పేర్కొన్నారు. కుంభమేళాకు తరలివెళ్లిన వారిలో గాండ్ల రాజ్‌కుమార్, శేరి శ్రీనివాస్, గాండ్ల సురేష్, గాండ్ల సుధాకర్, బిరదర్ రాచప్ప, బస్వరాజ్, శంకర్, భద్రారెడ్డి, దశరథ్, శ్రీకాంత్, బిరదర్ శివరాజ్, సేరి ప్రభాకర్‌లు ఉన్నారు.

### న్యాయవాది బాల్కే కిషన్‌కు నివాళులు



బాల్కే కిషన్‌రావుకు నివాళులు అర్పిస్తున్న మల్‌శెట్టి

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ప్రముఖ న్యాయవాది కీర్తి శేషులు బాల్కేకిషన్‌రావు దశదిన కర్మలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారులసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్‌శెట్టి పాల్గొని,ఘనంగా నివాళులు అర్పించారు. కిషన్‌రావు కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ప్రకటించారు.

### అంతక్రియల్లో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి



బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

**సిర్గాపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొక్కాస్‌గాం గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి తండ్రి మృతి చెందినట్లు తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. చంద్రశేఖర్‌రెడ్డి వెంట యాదవ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, జయరాజ్ తదితరులు ఉన్నారు.

### ఏడుపాయల్లో భక్తుల సందడి



వనదుర్గామాత దర్శనానికి బారులు తీరిన భక్తుల దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకుపోయి ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఆర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఇఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, వర్ణాచారి, బత్తిని రాజు, నరేష్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

### మహాపడిపూజలో పాల్గొన్న సెట్విన్ చైర్మన్



శివస్వాముల మహాపడిపూజలో పాల్గొన్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిరాగ్‌పల్లిలో ఆదివారం గొల్ల అశోక్ నిర్వహించిన శివస్వాముల మహాపడి పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మహాపడి పూజా కార్యక్రమానికి సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు. పూజాకార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్‌నాయకులు, శివస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.